# కొత్తకథ
2017

సంపాదకులు
కుప్పిలి పద్మ
అక్కిరాజు భట్టిప్రోలు



# కొత్త కథ
2017

సంపాదకులు

కుప్పిలి పద్మ
అక్కిరాజు భట్టిప్రోలు

రైటర్స్ మీట్ ప్రచురణలు



# ఇవీ కథలు


1. బ్రదర్ ఆఫ్ బంగారి • అక్కిరాజు భట్టిప్రోలు • 13

2. మెలకువ ముందు కల • అరిపిరాల సత్యప్రసాద్ • 29

3. ఒక జీవితం... రెండు కలలు... • ఆకునూరి హాసన్ • 37

4. నల్లగాలి • భగవంతం • 45

5. ఇద్దరు మంచివాళ్ల అడల్ట్ కథ • జి.ఎస్.రామ్మోహన్ • 55

6. ఛోటి • హనీఫ్ • 69

7. ఫ్రెనర్ లా విదా • కొల్లూరి సోమశంకర్ • 75

8. వాటర్ ఫ్రంట్ • కుప్పిలి పద్మ • 85

9. వెలుతురు నీడలు • కాకుమాని శ్రీనివాసరావు • 103

10. క్రీ.పూ.–క్రీ.శ. • కోడూరి విజయకుమార్ • 111

11. తోలు బొమ్మలాట • కూనపరాజు కుమార్ • 121

12. చున్నీ • కె.వి. కరుణకుమార్ • 129



# ఇవీ కథలు


13. పెన్సిల్ బాక్స్ • మహమ్మద్ ఖదీర్‌బాబు • 137

14. కృష్ణ శోధ • మోహిత • 153

15. ద డెడ్ మాన్ ఈజ్ గోయింగ్ టు సింగ్ • మహి బెజవాడ • 159

16. సున్నాలు • మెర్సీ మార్గరెట్ • 171

17. మట్టి గోడలు • నాగేంద్ర కాశీ • 177

18. శ్రీమతి సర్టిఫికెట్ • పూడూరి రాజిరెడ్డి • 187

19. వికృతి • రాధిక • 191

20. UNKNOWN • సురేష్ • 197

21. కొన్న తల్లి • సింహాద్రి నాగశిరీష • 211

22. స్క్రాపీ • శాంతిశ్రీ • 217

23. ఓ హెన్రీ స్టోరీ • వెంకట్ సిద్ధారెడ్డి • 227

# బ్రదర్ ఆఫ్ బంగారి



## అక్కిరాజు భట్టిప్రోలు

పుట్టింది విజయవాడ– 1967లో. పెరిగిందంతా ఖమ్మం ఏజెన్సీ ప్రాంతంలో. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి ఎంసిఏ చేసి ఎనిమిదేళ్ల పాటు అమెరికాలో సాఫ్ట్‌వేర్ రంగంలో పని చేశారు. ఇప్పటికి డజను కథలు రాశారు. అమెరికాలో ట్విన్ టవర్స్ కూల్చివేతపై రాసిన కథ 'నాక్కొంచెం నమ్మకమివ్వు' ప్రస్తావించదగినది. తానా కథల పోటీలో రాసిన 'నందిని' కథ బహుమతి గెలుచుకుంది. గతంలో 'రచ్చబండ' గ్రూప్‌కు మోడరేటర్‌గా పని చేసిన అనుభవం ఉంది. 'మూడు బీర్ల తర్వాత' పేరుతో సొంత బ్లాగ్ నడుపుతున్నారు. కథ రాయడాన్ని ఒక 'లెట్ అవుట్'గా భావిస్తానని అంటారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ రంగంలో పని చేస్తున్నారు.

మొబైల్: 9866551263

'మేడం మేడం' పని మనిషి జానకి పడకగది తలుపు కొట్టడంతో మెలకువ వచ్చింది లక్ష్మికి.

'వస్తున్నా' అని లేచి, అటాచ్డ్ బాత్రూం పక్కనే ఉన్న అద్దంలో ఓ చూపు పడేసి, నైట్ డ్రెస్ బటన్స్ అన్నీ సరిగ్గా ఉన్నాయో లేదో నిర్ధారించుకుంది. రాత్రి సంసారానికి ఆనవాళ్ళు లేవని నమ్మకం కలిగాక, దగ్గరగా వేసివున్న తలుపు తీసింది.

బెడ్రూం లోంచి హాల్లోకి నడుస్తూ 'గిన్నెలు తోమేశావా? రూంలో బట్టలు తీసు కుంటావా?' అడిగింది.

'అవునమ్మ. బట్టలు తీసుకోనికే' అంటూ బెడ్రూంలోకి నడిచింది జానకి.

హాల్లో పేపర్ చదువుతూ టి.విలో తెలుగు న్యూస్ చానెల్ చుస్తూ ఉన్న మావ గార్ని దాటుకుని వంట గదిలోకి వెళ్ళింది లక్ష్మి. అత్తగారు పులుసులో తాలింపు పెట్టే పన్లో ఉన్నారు.

'రఘు బాక్స్ తీసుకోకుండా వెళ్ళాడా అత్తయ్యా?' అనడిగింది.

ఈ ప్రశ్నలో చాలా సమస్యలున్నాయని ఇద్దరికీ తెలిసినా అలవాటు పడిపోయిన పద్ధతి కావడంతో పట్టించుకోరు..

అత్తగారు పనిలోంచి ఒక చూపు విసిరి మళ్ళీ పన్లోకి వెళ్ళిపోతూ అంది 'పొద్దున్నే మీటింగుట కదా. ఇడ్లీ ఉడికే దాకా కూడా ఆగకుండా బ్రెడ్ ముక్కొకటి టమాటా పచ్చడితో తినేసి, కాఫీ తాగి పరిగెట్టాడు. ఇంకా లంచ్ డబ్బా దాకా ఆగేదెక్కడా.'

'అవును.. పొద్దున్నే మీటింగ్ అన్నాడు. లంచ్ బాక్స్ అయ్యేదాకా ఉంటాడేమో ననుకున్నాను' అంది లక్ష్మి.

అత్తగారు మళ్ళీ ఓ చూపు పారేసి 'ఆఫీస్ కాంటీన్ లో తింటాడ్లే. మామూలేగా' నిర్లిప్తంగా అంది, ఇంకేమంటానికీ లేక.

# ఒక జీవితం...
# రెండు కలలు...



## ఆకునూరి హసన్

అసలు పేరు ఆకునూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు. 'హసన్' అనే కలం పేరుతో పాఠక లోకానికి పరిచితులు. పుట్టింది ఒంగోలులో 1965లో. కాని గత మూడు దశాబ్దాలుగా బాపట్లలో జీవితం స్థిరపడింది. బికామ్ బీఎల్ చేసి అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. ఇప్పటికి 60 కథలు, 8 నవలలు రాశారు. చేనేత కార్మికులపై రాసిన 'ఆరు గజాల జీవితం' కథకు గతంలో బహుమతి వచ్చింది. 'అందమైన తుఫాన్', 'సీల్డ్ కవర్', 'శిలాపుష్పం' వీరికి ఆదరణ తెచ్చిన పాపులర్ నవలలు. కొన్ని సరసమైన కథలు రాశారు. 'ఏదో తెలిసిందని రాస్తాము. రాశాక ఏమీ తెలియదని అర్థమవుతుంది. జీవితంలో వెతుకులాట కొనసాగుతుంది' అంటారు.

మొబైల్: 9849427699

అలారం మోగుతుంటె రోజులాగే పొద్దుటే అయిదు గంటలకు కళ్ళు తెరిచి, మంచం పక్కని డ్రెస్సింగ్ టేబుల్ మీదున్న సెల్‌ఫోన్‌లోని అలారంని ఆఫ్ చేసి కిటికీ లోంచి బయటకి చూశావ్.

తూర్పు ఆకాశంలో వెలుతురు చార.

తడి ఆరిన కళ్ళు వేళ్ళతో నలుపుకుంటూ లేచి కూర్చుని కాళ్లు చల్లటి ఫ్లోర్ మీద ఆనించి... ఎదురుగా అద్దంలో చూసుకుంటే– రేగిన జుట్టు, ఎరుపెక్కిన కళ్ళు, ఉబ్బిన రెప్పలూ, మెరిసే బుగ్గలూ.... వారం రోజుల క్రిందటి హెయిర్ కలర్ వదిలించుకుంటూ చెంపల్లో తెల్లగా నవ్వుతున్న వెంట్రుకలు.

కొత్తరోజు లోకి కళ్ళు తెరిచి, తొంభై కిలోల దేహాన్ని జీవితంలోకి కాస్తంత ముందుకి నెట్టబోయే ముందు మొట్టమొదట నీ ముఖాన్ని అద్దంలో ప్రేమగా చూసుకోవాలని కొన్ని పదుల ఏళ్ళ కిందటే ఎవరన్నా చెప్పారా నీకు?

ఇప్పుడు నీ ముఖం ఇంత ఉదయాన్నే చూసుకుంటుంటే.... నీకిప్పుడు జీవితం నిస్సారంగా శూన్యంగా, ఓట్ మీల్‌లా చప్పగా ఎందుకు అనిపిస్తుందో నువ్వు ఎప్పుడైనా ఆలోచించావా?

ఇది నీ జీవితంలో మళ్లీ ఉదయించిన, ఎలాంటి నూతనత్వం లేని సరికొత్త రోజని నీకు ఈ రోజు కూడా తెలుసు. కేలండర్లో ప్రతిపేజీలో కనిపించే అవే అంకెల్లా ఏ మార్పు లేకుండా కనిపించే నీ ముఖం కాలెండర్ లాంటిదని ఎవరో నీతో అన్నారు గానీ... నీ జీవితమే ఏ మార్పు లేని పేజీలతో ఒకే విధంగా ఉంటుందని... నీకెందుకు తెలీదూ??

# ఛోటి



## హనీఫ్

స్వస్థలం కొత్తగూడెం సమీపంలో ఉన్న తిప్పనపల్లి గ్రామం. పుట్టింది 1962. బి.ఏ డిస్‌కంటిన్యూ చేశారు. కొత్తగూడెం సింగరేణి కొత్తగూడెం డివిజన్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్నారు. ఇప్పటి వరకు  పద్నాలుగు కథలు రాశారు. 'పడమటి నీడ' వీరి కథాసంపుటి. 'ఇక ఊరు నిద్రపోదు', 'ముఖౌట'.... వీరి కవితా సంపుటాలు. 'సమాజంలో మార్పు కోసం నా వంతుగా నాలుగు అక్షరాలు రాస్తున్నా' అంటారు.

మొబైల్: 8328586518

నా పేరు ఛోటి.

మా అమ్మ నాకీ పేరు ఎందుకు పెట్టిందో గాని వయసు పెరిగినా చిన్న దానిగానే ఉండిపోయాను. అందుకు తప్ప అమ్మను ఎప్పుడు కోప్పడను.

అమ్మంటుంది– 'నువ్వు ఇలా చిన్నదానిగా ఉన్నావు కాబట్టి నాకు అమితంగా ముద్దొస్తున్నావు. లేకుంటే ఎంతో పెద్ద దానివైపోతే ఎందుకు ముద్దొస్తావు చెప్పు'

అవును గదా. పెద్ద పెరిగి ఆ అదృష్టాన్ని చేజార్చుకోవడం ఏ మూలనో నాకు ఇష్టం లేదని అప్పుడప్పుడు అనిపిస్తుండేది.

అమ్మ నాకు ఎన్నెన్నో మంచి మంచి పనులు, అలవాట్లు నేర్పించింది. మంచి అలవాట్లన్నీ నా దగ్గరే పోగుపడి ఉన్నాయని ఇంటికొచ్చినవాళ్లు నన్ను, నా అలవాట్లను చూసి మెచ్చుకుంటుంటే భలే సంతోషం అనిపించేది.

అమ్మ మంచి సుగుణాలన్నీ నాలోనే ఎందుకు నూరి పోసింది?

నేనంటే అంత ఇష్టం కాబట్టేగదా.

అంతగా ఇష్టపడే వాళ్లుంటే జీవితం ధన్యం కదూ.

అందుకే అమ్మ చుట్టే తిరుగుతుంటాను.

అమ్మ చీర కుచ్చీళ్లు విడిచి ఉన్న క్షణాలు, నా డైరీలో ఉండవేమో అనిపిస్తుంది.

అమ్మకు ఓ మంచి అలవాటుంది. అదెంటో చెప్పనా? ప్రతిరోజూ డైరీ రాసుకుంటుంది. వేరే ఏమిటో కాదు. అన్నయ్యల గురించి, నా గురించే. మా ముగ్గురి ముచ్చట్లు ఉండని పేజీ ఉండదంటే నమ్మండి.

'ఛోటీ అది చేసింది, ఛోటీ ఇది చేసింది' అని. అన్నయ్యల గురించి చాలా తక్కువ. రాసినా ముక్తసరిగా రాస్తుంది. నాకు జ్వరం వచ్చినా ఏ నొప్పొచ్చినా నా

# వాటర్ ఫ్రంట్



## కుప్పిలి పద్మ

తెలుగు పాఠకులకు చిరపరిచితమైన పేరు. పుట్టింది వైజాగ్. పెరిగింది రాజమండ్రి. నగర జీవనంలో స్త్రీల సంఘర్షణలను మొదటగా నమోదు చేయడమే కాదు స్థిరంగా కొనసాగిస్తున్నారు. ఆరు కథాసంపుటాలు, మూడు నవలలు, మ్యూజింగ్స్ వెలువరించారు. 'మసిగుడ్డ', 'ముక్త', 'సాలభంజిక' తదితర కథలు వీరి దృష్టికోణాన్ని నిశితంగా పాఠకులకు చేరవేశాయి. 'వార్త' దినపత్రికలో దశాబ్దకాలం పాటు 'మైదానం' కాలమ్‌ను నిర్వహించడం విశేషంగా చెప్పుకోవచ్చు. సున్నితమైన వాక్యాలతో భావుకత్వ విన్యాసంతో కథను నడపడం వీరి శైలి.

మొబైల్: 9866316174

## 1

నిలువెత్తు హోటల్లోకి కారు తిరగబోతోండగా అప్పటి వరకూ పేషంట్స్, ఆపరేషన్ థియేటర్ హెడ్ సిస్టర్ చేసిన కాల్స్‌ని అటెండ్ చేసిన హిమగౌరి సెల్‌ఫోన్‌ని హ్యాండ్ బ్యాగ్‌లో పెట్టి, కాంపాక్ట్ పౌడర్ బాక్స్‌ని తెరచి ఆ చిన్నిఅద్దంలో తన బంగారు లేతవన్నె ముఖంలో కళ్ళ కాటుక, పెదవులపై లేత గులాబి రంగు తడి ఆరని లిప్ స్టిక్, విశాలమైన నుదిటిపై కనుబొమ్మల నడుమ మెరూన్ కలర్ గుండ్రని కుంకుమ బొట్టు పర్ఫెక్ట్‌గా వున్నాయో లేదో చూసుకుంది.

ఆరి వర్క్ చేసిన బేబీ పింక్ కాశ్మీరీ సిల్క్ చీర పయిటకి పెట్టిన స్టెప్స్ అన్నీ నీట్‌గా వున్నాయో లేదో కూడా చెక్ చేసుకొని ఆ బాక్స్‌ని బాటిల్ గ్రీన్, సగం బేబీపింక్‌తో వున్న హ్యాండ్‌బ్యాగ్‌లో పెట్టి, స్ట్రాబెరీ బాడీక్రీం కాస్త చేతికి రాసుకొనే సరికి కారు పోర్టికోలో ఆగింది.

లాబిలో అమర్చిన ఫ్రెష్ పువ్వులని చూసుకొంటూ లిఫ్ట్ దగ్గర ఆగింది. లిఫ్ట్‌లోకి రాగానే అప్పటికే అందులో వున్న వ్యక్తి  రెండు చేతులతో ఫోన్ పట్టుకొని చకచకా టెక్స్ట్ చేస్తుంటే అతనిది రోజూ లివింగ్ రూమ్‌లో చూసే ముఖంలా అనిపించిం దామెకి. లిఫ్ట్ ఐదవ ఫ్లోర్‌లో ఆగి ఆగ్గానే అతను అందులోంచి బయటకి వచ్చి వేగంగా వెళ్ళిపోయాడు.

అప్పుడామెకి చప్పున తట్టింది– యెస్. మిహిర్ సవ్యసాచి... న్యూస్ విత్ హ్యూమన్ ఫేస్... నేషనల్ ఛానల్ జర్నలిస్ట్... ఇతను యీ మధ్య ఛానల్లో కనిపించ టం లేదు కదా అనుకుంది. ఎందుకనో... యిలానే వుంటుంది తన జనరల్ నాలెడ్జ్. తనకి తను యెప్పుడు యెవరికి యే కళ్ళ ఆపరేషన్ చేసిందో, యే కళ్ళకి యే ట్రీట్

# కృష్ణ శోధ




## మోహిత

పుట్టింది గుంటూరులో. 1987. ఎస్.వి. యూనివర్సిటీ నుంచి ఎం.ఏ సోషల్ వర్క్ చేశారు. ఇప్పుడు హైదరాబాద్ ఆల్ ఇండియా రేడియోలో ట్రాన్స్‌మిషన్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నారు. ఇప్పటికి మూడు కథలు రాశారు. ఇది నాల్గవ కథ. 'విపుల'లో కొన్ని అనువాద కథలు ప్రచురితం అయ్యాయి. 'మన మానసిక స్థాయిని ఒక మెట్టు పైకి తీసుకెళ్లేదే మంచి సాహిత్యం' అని భావిస్తారు.

మొబైల్: 9885907062

‘కృష్ణా. నీవు నన్నెంత బ్రతిమాలినను కాళిందీ తీరమునకు రాను. రాను గాక రాను. ఈ నిశీథ సమయంబునట. నేనట. తన తోడి రావలెనట. ఇదెట్లు పొసగును?’

❖ ● ❖

గంగ పారినట్లు కదలిపోయెడిదాన
ప్రేమ తృష్ణనెండి వేగియున్న
నా వలపు తలపుల నారుమడి తడుప
వేగ తరలి రావె ప్రేమ గంగ!

❖ ● ❖

వెనుదిరిగి కృష్ణుడు తన వెనుకగాని, ప్రక్కల గాని లేకుండుట గమనించి ఇంచుక ఆశ్చర్యముగ ‘ఏడీ వెన్నదొంగ. ఆహా. తెలిసినదిలే నీ దొంగాట. ఎందు బోయెదవు గాక’

‘అదె నందనందనుండ తర్హితుండయ్యె...’

‘ఇచ్చటెచటను లేడే ఏమయి ఉండును? ఇంతవరకు మాతో సరస సల్లాపములాడుచుండి ఇంతలో అదృశ్యమయి ఆ మాయవాడు ఎక్కడ దాగినాడమ్మా?’

❖ ● ❖

మనసు తెలిపియుండ మనువాడ రమ్మంటి
తెగువతనము లేదె మగువ నీకు
వలపు తెలిపియుండ నను చేరమ్మంటి
భంగపాటె పాడి సఖియ నీకు!

❖ ● ❖

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kottha+Katha+2017**

* * *